ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 18 మార్చి 2026 | ■ 12 పేజీలు



11

మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్‌కు కన్నీటి వీడ్కోలు



# బరితెగించిన మెడికల్ మాఫియా..!

- ■ ఉమ్మడి జిల్లాలో మెడికల్ మాఫియా మాయాజాలం
- ■ పల్లెలకు విస్తరించిన వ్యాపారం
- ■ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా మెడికల్ షాపులు..
- ■ అర్హత లేని సిబ్బందితో నడుస్తున్న ఫార్మసీలు
- ■ డాక్టర్ల చీటి లేకున్నా యథేచ్ఛగా వివిధ రకాల మందుల విక్రయం
- ■ ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రైవేట్ ఆసుపత్రుల భారీ ఆఫర్లు
- ■ మామూళ్ల మత్తులో అధికారులు
- ■ నామమాత్రపు తనిఖీలు..

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మెడికల్ మాఫియా రోగులను రకరకాలుగా దోపిడీ చేస్తోంది. పలు ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలు సంపాదనే ధ్యేయంగా సిండికేట్‌గా మారాయి. చిన్న, పెద్ద హాస్పిటల్ అనే తేడా లేకుండా ముందే ధరలను నిర్ణయించుకొని ఒకేరకంగా వసూలు చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలకు కమీషన్లు ఇస్తూ దందా కొనసాగిస్తున్నాయి. రోగి ఆస్పత్రిలో చేరితే యాజమాన్యాలకు పండుగే అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. మరోవైపు హాస్పిటల్‌కు అనుబంధంగా సొంతంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ డాక్టర్ ద్వారా నాణ్యత లేని మందులను రాయిస్తూ లాభాలను ఆర్జిస్తున్నాయి. తమకు ఎక్కువ లాభం ఉండే, నాసిరకమైన లోకల్ కనీసం ఐదు నుంచి పది రకాలు రాయాలని డాక్టర్లను యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది వైద్యులు ప్రత్యేకంగా సిబ్బంది నియమించుకొని మరి పల్లెల్లో మందుల విక్రయాలకు తెరతీశారు.



10



2

### జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

## ప్రజలు ఆందోళన చెందవద్దు

- ■ నిబంధనలు మీరితే వేటు! ■ అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిక
- ■ సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయి ■ నిబంధనల ఉల్లంఘనపై అధికారులకు ఆదేశం
- ■ సారంగాపూర్‌లో రికార్డులు, నిల్వలను పరిశీలించిన కలెక్టర్ అభిలాష అభినవ్..

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా, భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని గ్యాస్ సిలిండర్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వినియోగదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత వినియోగదారులు ఏజెన్సీల వద్దకు రావాల్సిన అవసరం లేదని, నిర్ణీత గడువు లోగా సిలిండర్లు డోర్ డెలివరీ చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు.

### త్వరలో 24 గంటల

## వైద్యం సేవలు

- ■ గిరిజన పల్లెలకు నాణ్యమైన సేవలే లక్ష్యం
- ■ తలమడుగు పీహెచ్‌సీలో రూ.2లక్షల విలువైన వైద్య పరికరాలు ప్రారంభం
- ■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడి
- ■ గర్భిణీలు 'టిఫా' స్కాన్ చేయించుకోవాలి
- ■ ఎస్బీఐ, మిత్ర ఎన్జీఓ సహకారంతో కొత్త హంగులు
- ■ బీపీ, షుగర్ బాధితులకు ఇంటి వద్దకే మందులు



## ఆదివాసీల గూడెంలో పోలీస్ భరోసా



3

- సిరికొండ మండలం పాలవాగులో భారీ ఉచిత వైద్య శిబిరం..
- నాటు వైద్యాన్ని నమ్మొద్దు
- గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు..
- విద్యతోనే భవిష్యత్తు మారుతుంది
- గంజాయిని వీడండి.. గ్రామ గౌరవాన్ని పెంచండి!
- సాగు చేసినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- గిరిజన గ్రామాల్లో చైతన్యం నింపిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీసు సిబ్బంది...

"విద్యే మీ ఆయుధం.. ఆరోగ్యమే మీ మహాభాగ్యం" అంటూ సిరికొండ మండలంలోని కుంటగూడ, పాలవాగు గిరిజన ప్రజలకు జిల్లా పోలీసులు అండగా నిలిచారు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, మారుమూల గూడాల్లో వైద్య వెలుగులు నింపేందుకు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వయంగా నడుం బిగించారు. గిరిజన హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. సిరికొండ మండలం పాలవాగులో నిర్వహించిన మెగా వైద్య శిబిరం గిరిజనులకు భరోసానివ్వడమే కాకుండా, పోలీసులు తమ ప్రాణమిత్రులనే నమ్మకాన్ని కలిగించింది. ఈ కార్యక్రమం ఆద్యంతం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.



## జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

# ప్రజలు ఆందోళన చెందవద్దు





- నిబంధనలు మీరితే వేటు!
- అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిక
- సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయి..
- సారంగాపూర్‌లో రికార్డులు, నిల్వలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- నిబంధనల ఉల్లంఘనపై అధికారులకు ఆదేశం..

**సారంగాపూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా, భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని గ్యాస్ సిలిండర్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యం, గోదాం నిర్వహణలో భద్రతా ప్రమాణాల లోపాలపై ఆమె ఏజెన్సీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినియోగదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత వినియోగదారులు ఏజెన్సీల వద్దకు రావాల్సిన అవసరం లేదని, నిర్ణీత గడువులోగా సిలిండర్లు గ్రామాలకు డోర్ డెలివరీ చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. సిలిండర్ల సరఫరాలో జాప్యం జరిగితే లేదా వినియోగదారులకు ఇబ్బందులు కలిగితే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని, యథావిధిగా సరఫరా జరుగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా బ్లాక్‌లో విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గోదాం లోపల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్న ప్రదేశంలో అవసరమైన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఉండాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తక్షణమే తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జిల్లాలోని గ్యాస్ గోదాములను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలపై సమగ్ర చెక్‌లిస్ట్ రూపొందించాలని ఆదేశించారు. ఫైర్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనలు పాటించని ఏజెన్సీలపై చట్టప్రకారం భారీ జరిమానాలు విధించాలని సూచించారు. గ్యాస్ గోదాముల నిర్వహణ, భద్రతా చర్యల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని హెచ్చరించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు



**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అక్రమ మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పని కలెక్టర్ హెచ్చరిక**



**సారంగాపూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

మంగళవారం సారంగాపూర్ మండలంలోని జాం గ్రామ చెరువు సమీపంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల అవసరాల కోసం మొరం తవ్వకాలు చేపట్టాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా రెవెన్యూ అధికారుల అనుమతి పొందిన తర్వాత మాత్రమే తవ్వకాలు చేయాలని సూచించారు. అక్రమ మొరం తవ్వకాలపై రెవెన్యూ అధికారులు పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశించారు. మొరం, ఇసుక అక్రమ తవ్వకాలు చేసే వారిపై అలాగే అక్రమంగా రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మైనింగ్ అధికారి హరి ప్రసాద్, తహసిల్దార్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



## జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యునికి

# డాక్టరేట్ పట్టా ప్రదానం

**లక్ష్మణచందా, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

మండల పరిధిలోని పొట్టపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి పెద్దోళ్ల రాములు-గంగవ్వ దంపతుల మూడవ కుమారుడు నరేష్ కుమార్ రాజనీతి శాస్త్ర విభాగంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రమణ పర్యవేక్షణలో "విద్యా హక్కు చట్టం మహిళ సాధికారత పై దాని ప్రభావం" అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. నరేష్ కుమార్ ప్రస్తుతం నిర్మల్, మంచిర్యాల్ జిల్లాలలో జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యునిగా విధులు నిర్వహిస్తున్నారు. పీహెచ్డీ పరిశోధనలో తనకు సహకరించిన గురువులు, ప్రొఫెసర్లు, స్నేహితులు, బంధువులు కుటుంబ సభ్యులకు డాక్టర్ నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. సాధారణ ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమైన తన విద్యా ప్రస్థానం నేడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందడం విశేషం. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.



## తిండి లేక విద్యార్థుల అవస్థలు..!

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో విద్యార్థులు సోమవారం మధ్యాహ్నం నుండి తిండి లేక నానా అవస్థలు పడ్డారు. విద్యార్థుల భోజనం కోసం రూ.50 ఇవ్వాలని వాచ్‌మన్ సునీల్ డిమాండ్ చేశారని విద్యార్థులు ఆరోపించారు. ఈ విషయం ఏబీవీపీకి చేరడంతో హాస్టల్ వార్డెన్‌ను ఏబీవీపీ కార్యకర్తలు నిలదీశారు. దీంతో హడావిడిగా కూరగాయలు తెప్పించి రాత్రి 9 గంటలకు విద్యార్థులకు భోజనం అందించారు. అయితే ఈ విషయంపై వాచ్‌మన్‌ను వివరణ కోరగా, విద్యార్థులను డబ్బులు అడగలేదని వాపోయాడు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ వ్యాపారాలు చేస్తే పట్టాల రద్దు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. తానూర్ మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులు తమకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో సాగు చేయకుండా వాటిని ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా కొందరు మొరం వ్యాపారం సాగిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులను గుర్తించి, వారి పేరిట ఉన్న పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అసైన్డ్ భూములను అర్హులైన పేదలు సాగు నిమిత్తం మాత్రమే వినియోగించుకోవాలని, వాటిని ఇతరులకు విక్రయించడం లేదా వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వారి పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# సమస్యలను పరిష్కరించాలి

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం విరమించారు. డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ దీక్షా శిబిరాన్ని సందర్శించి, ఆశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డీఎంహెచ్ఓ సానుకూల స్పందనతో ఆశా కార్యకర్తలు తమ నిరసనను విరమించి, ఆయనకు వినతిపత్రం అందజేశారు.



## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణలో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు..మజార్, శ్రావణ్ రెడ్డి, రమేష్, ఎస్ఎన్ రెడ్డి, రాజేశ్వర్, ఎస్. రమేష్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల గూడెంలో పోలీస్ భరోసా







- పాలవాగులో భారీ ఉచిత వైద్య శిబిరం
- నాటు వైద్యాన్ని నమ్మొద్దు
- విద్యతోనే భవిష్యత్తు మారుతుంది
- గంజాయిని వీడండి.. గ్రామ గౌరవాన్ని పెంచండి!
- సాగు చేసినా, సేవించినా కఠిన చర్యలు
- గిరిజన గ్రామాల్లో చైతన్యం నింపిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరికొండ, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని, వైద్య సదుపాయాలు మరింత చేరువ చేసే ఉద్దేశంతో మంగళవారం సిరికొండ మండలంలోని కుంట కూడా గ్రామపంచాయతీ పరిధిలోని పాలవాగు అమ్లెట్‌లో ఆదివాసీలకు ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం నందు కుంట కూడా పాలవాకు గ్రామాల 100 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం, ఆదిలాబాద్ నుండి నిష్ణాతులైన ప్రముఖ ప్రైవేటు వైద్యుల సహాయంతో నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరం నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యత కేటాయించాలని, నాటు వైద్యాన్ని నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. రక్తహీనతకై ఇప్పపువ్వు లడ్డూలను తినాలని సూచించారు. అభివృద్ధిని కోరుకునేవారు సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలని అలాంటి వారి సమాచారం వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని తెలిపారు. గంజాయి నిర్మూలనకై జిల్లా పోలీసులు చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని, గంజాయి పండించడం, రవాణా చేయడం, సేవించడం, చట్టరీత్య నేరమని, గంజాయి అలవాటు పడిన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్సను అందజేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించడం వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని తెలిపారు. యువత గ్రామాలను వదిలి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలను సాధించి గ్రామాల పేరును, కీర్తి ప్రతిష్టలను పెంచేలా కష్టపడి చదవాలని సూచించారు. గ్రామంలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. వైద్య శిబిరం నందు చికిత్సను అందుకున్న బాధితులు ఎలాంటి అదనపు చికిత్స కై ఆదిలాబాద్ నందు ఉన్నత వైద్యానికి సిఫార్సు చేసినట్లయితే వారికి సరైన సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంచి ఆహారా అలవాట్లను అలవర్చుకోవాలని అన్నం తినడం తక్కువ చేసి, జొన్న లాంటి వాటిని తినడం అలవర్చుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ హెల్మెట్ ధరిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ఉండాలని ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు చేస్తున్న జిల్లా పోలీసుల కృషికి సహకరించాలని తెలిపారు. మొదటగా ఈ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మరియు ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే లను గ్రామ ప్రజలు ఆదివాసి సాంప్రదాయాల డప్పు వైద్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. తదుపరి కొమరం భీమ్ చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా ఆదివాసీలు తమ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించాలని, ప్రజలు ఎలాంటి వైద్య సేవలకైనా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలి అన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి గ్రామాల, ప్రజల అధివృద్ధికి సహాయ పడాలని తెలిపారు. ఆదివాసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది, ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఇచ్చోడా సిఐ సిహెచ్ రమేష్, సిరికొండ ఎస్సై ఎస్. పూజ, డాక్టర్లు డా.ఆడే క్రాంతి కుమార్, జనరల్ ఫిజిషియన్, రజిత క్రాంతి కుమార్, గైనకాలజిస్ట్, డా.ఆనంద్, డెంటల్, డా శృమిత్ జవ్వాజి, ఆర్థోపెడిక్, డా వివేక్, గ్యాస్ట్రిక్, డా. మహేష్, ఆప్తమలజిస్ట్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు వైద్య బృంద సభ్యుడు శాంత రాజ్, గ్రామ సర్పంచ్ మీరా బాయి, సార్ మేడిలు, జిల్లా మేడి, పాల్గొన్నారు.

# పశువులకు 'గాలికుంటు' రక్షణ



- జిల్లాలో టీకాల పండుగ ప్రారంభం!
- 3.38 లక్షల పశువులకు ఉచితంగా టీకాలు
- తలమడుగులో ప్రచార రథాన్ని ప్రారంభించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- పాడి రైతులకు ఆర్థిక నష్టం కలగొద్దు
- ప్రతి పశువుకు టీకా వేయించాలి
- నెల రోజుల పాటు సాగనున్న ప్రత్యేక డ్రైవ్.
- రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్





**తలమడుగు, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

పశువుల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామూహిక ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలనబిప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం తలమడుగు మండల కేంద్రంలోని పశువైద్యశాలలో 8వ విద్యా జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని, అవగాహన కల్పించే ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేసే ప్రక్రియను స్వయంగా పరిశీలించి, కార్యాలయ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ఉన్న 2,90,000 ఆవులు, 48,000 గేదెలకు ఈ నెల రోజుల పాటు సాగే ప్రత్యేక కార్యక్రమంలో టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని, అందుకే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు ఉచితంగా టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. ప్రచార రథం ద్వారా పల్లెల్లో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ పశువైద్యశాల రికార్డులను తనిఖీ చేసి, అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం గ్రంథాలయాన్ని, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, డాక్టర్ లావణ్య, తహసిల్దార్ రాజ్ మోహన్, రైతులు, గ్రామస్తులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



### కాంగ్రెస్ హామీలపై ఎమ్మార్పీఎస్

# మహా ధర్నాకు పిలుపు

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న హైదరాబాద్‌లోని ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నా చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో చేపట్టే ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్జల్ కాంతారావు మాదిగ, సుంకే రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# చేతిపంపు మరమ్మత్తులు

**కౌటాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

కౌటాల మండలంలోని తాటినగర్ గ్రామంలో చేతి పంపు చెడిపోవడంతో నెలకొన్న మంచినీటి సమస్యను గ్రామస్తులు సర్పంచ్ కత్కర్ అనీల్ దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ అనీల్, ఉప సర్పంచ్ సజన్ వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని, పంపును మరమ్మత్తు చేయించారు. దీంతో గ్రామ ప్రజల నీటి ఇబ్బందులు తొలగిపోయాయి. గ్రామస్తులు సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



# దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**తలమడుగు, మార్చి 17 (ప్రభాత సమాచారం):**

ఎండలు ముదురుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజల, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం తలమడుగు మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ విభాగాలు మరిన్ని చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఆయన చలివేంద్రంలోని నీటిని తాగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీఓ శంకర్, రెవెన్యూ మరియు మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో 24 గంటలపాటు 'వైద్యం'





- గిరిజన పల్లెలకు నాణ్యమైన సేవలే లక్ష్యం
- తలమడుగు పీహెచ్‌సీలో రూ.2లక్షల విలువైన వైద్య పరికరాలు ప్రారంభం
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడి
- గర్భిణీలు 'టిఫా' స్కాన్ చేయించుకోవాలి
- ఎస్బీఐ, మిత్ర ఎన్జీఓ సహకారంతో కొత్త హంగులు
- బీపీ, షుగర్ బాధితులకు ఇంటి వద్దకే మందులు!

**తలమడుగు, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా తలమడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిత్ర ఎన్జీఓ సహకారంతో ఏర్పాటు చేసిన రూ. 2 లక్షల విలువైన నూతన వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య శిబిరాల ద్వారా వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, అవసరమైన చికిత్సను అక్కడికక్కడే అందించాలని సిబ్బందిని ఆదేశించారు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలను సకాలంలో పరిష్కరించకపోతే అవి భవిష్యత్తులో ప్రాణాంతక వ్యాధులుగా మారే ప్రమాదం ఉందని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గర్భం దాల్చిన నాలుగు లేదా ఐదు నెలల సమయంలో తప్పనిసరిగా 'టిఫా' స్కాన్ చేయించడం ద్వారా శిశువుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవచ్చన్నారు. దీనివల్ల ప్రసవ సమయంలో తలెత్తే ఇబ్బందులను అరికట్టి తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండి, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. దీంతో పాటు, దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్ మరియు టీబీ బాధితులకు క్రమం తప్పకుండా మందులు పంపిణీ చేయాలని, తద్వారా కిడ్నీ, లివర్ వైఫల్యాల వంటి తీవ్ర సమస్యలను నివారించవచ్చని స్పష్టం చేశారు. ప్రస్తుతం 12 గంటలు అందుబాటులో ఉన్న పీహెచ్‌సీ సేవలను భవిష్యత్తులో 24 గంటలకు విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నామని, ఎన్‌క్వాస్ గుర్తింపు సాధించడం ద్వారా ఆసుపత్రికి అదనపు నిధులు, వసతులు సమకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రామచంద్ర రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్పల్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్, తహసీల్దార్ రాజ్ మోహన్, డాక్టర్ హరీష్, శ్రీధర్, ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామస్తులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలి



## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**కాసిపేట, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి నర్సరీ, పారిశుధ్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన తాగునీరు అందించాలన్నారు. గ్రామంలోని మార్కెట్ ప్రాంతాన్ని సందర్శించి పరిశుభ్రత నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేసి మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.



గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించి ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ సాగుపై అవగాహన

**బెజ్జూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని మర్తిడి, ముంజంపల్లి గ్రామాలలో మంగళవారం భారతి అగ్రికల్చర్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కన్సల్టెన్సీ కోఆర్డినేటర్ మొగిలి స్వాతి, ఆర్గానిక్ ట్రైనర్ కానిగంటి లక్ష్మణ్ వర్మ మాట్లాడుతూ, రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి, భూసార పరీక్షల ఆధారంగా సాగు చేయాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల భూమి సారవంతం కావడమే కాకుండా, వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్థనలకు సౌకర్యాలు

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో రంజాన్ పండుగ నాటికి ఈద్గాం ప్రార్థన మందిరాల వద్ద అన్ని ఏర్పా ట్లు పూర్తి చేస్తామని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఈదుగాంలను సందర్శించారు. ఈద్గా ప్రాంతంలో జరుగుతున్నా పనులను పలువురు కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రంజాన్ పార్వదినాన ఈద్గా ప్రత్యేక ప్రార్థనలకై మున్సిపల్ శాఖ పరంగా ఏర్పాట్లు చేయడం ఆనవాయితీగా వస్తుందని, ఈ నేపత్యంలో ఈసారి మున్సిపల్ శాఖ ఇప్పటికే ఏర్పాట్ల పనులు ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇమ్రానుల్లా, ముజహిద్, రఫీ, జకీ, ఇర్ఫాన్, కత్తి నరేందర్, అడప పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.





# హామీలు నెరవేర్చాలని వినతి

**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం తహశీల్దార్ రఫాత్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీల్లో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్, గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు బోట్ల సత్యనారాయణ, 12వ డివిజన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, 13వ డివిజన్ ఇంచార్జి ములుకాల కుమార్, గర్మిళ్ల జోన్ ఎస్సి మోర్చా అధ్యక్షుడు బింగి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కర్రె లచ్చన్న, మెట్టుపల్లి జయరాం రావు, వైద్య శ్రీధర్, అంకం మనోజ్, శ్రీను, రాజేంద్రప్రసాద్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తాంసి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా తాంసి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిత్ర ఎన్జీఓ సహకారంతో ఏర్పాటు చేసిన రూ. 2 లక్షల విలువైన నూతన వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. లేబర్ రూమ్‌లో అవసరమైన టేబుల్స్, స్ట్రెచర్లు, డిజిటల్ బీపీ అపారటస్, రోగుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను విరాళంగా అందించిన ఎస్బీఐ అధికారులకు, మిత్ర ఎన్జీఓ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య ఉప కేంద్రాలు లేదా ప్రాథమిక





ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. సకాలంలో వైద్యం చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని, ప్రజలు ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుకోవాలని కోరారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ త్వరలోనే జిల్లాలో ప్రతి మహిళకు 'హెల్త్ ప్రొఫైల్' తయారు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పీహెచ్‌సీ, సబ్ సెంటర్ల స్థాయిలో ప్రతిరోజూ 50 మంది మహిళలకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిగతులను నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రామచంద్ర రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్పల్ కుమార్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, తహసీల్దార్ లక్ష్మీ, ఎంపీడీఓ మోహన్ రెడ్డి, తాంసి బ్రాంచ్ మేనేజర్ శైలేష్, మైత్రి హోలిస్టిక్ హెల్త్ సొసైటీ లక్ష్మి రెడ్డి, శ్రావ్య వాణి, సర్పంచ్ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాసిపేట 1వ గనిపై పని చేయని ఆర్వో ప్లాంట్



**కాసిపేట, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని కాసిపేట వన్ ఇంక్లైన్ గని కార్మికులు తాగు నీరు కష్టాలతో ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజులుగా కాసిపేట 1వ గనిపై ఉన్న ఆర్వో ప్లాంట్ పని చేయడం లేదు. ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులు చేయించాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా మారింది. కార్మికులు నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఎండాకాలం కావడం.. దాహం అధికంగా ఉండడంతో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్వో ప్లాంట్ రిపేర్‌లో ఉండటంతో కాసిపేటలో ఉన్న ప్రైవేటు ఆర్వో ప్లాంట్ నుండి మంచి నీరు

### ఇబ్బందులు పడుతున్న కార్మకులు

తెస్తుండగా.. కొన్ని డబ్బాలు తేవడంతో అవి కార్మికులందరికీ సరిపోక నీళ్లు అందడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. ఇటీవల కార్మికులు ఆందోళన చేస్తే వెంటనే మరమ్మత్తులు చేయిస్తామని అధికారులు హామీ ఇచ్చినా ఇప్పటి వరకు రిపేర్ చేయించలేదని.. దీంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎండాకాలం పరిస్థితి తీవ్రంగా ఉందని, నీళ్లు లేకుంటే కష్టంగా ఉందని, వెంటనే గనిపై ఆర్వో ప్లాంట్ కు మరమ్మత్తులు చేయాలని కార్మికులు కోరుతున్నారు.



## వార్డుల్లోని సమస్యలు పరిష్కారిస్తాం

**నార్నూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
పంచాయతీ పరిధిలోని వార్డుల సమస్యలు దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ బానోత్ కావేరి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలోని ప్రాంగణంలో పాలకవర్గం సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ గ్రామసభలో పాలకవర్గ సభ్యులు, ఆయా శాఖల అధికారులు,స్థానికులు పాల్గొన్నారు. వార్డులోని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రజలందరి సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. గ్రామస్తులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డీప్యూటీ తహసీల్దార్ శ్యాంసుందర్,ఉప సర్పంచ్ మహ్మద్ ఖురేషి, కార్యదర్శి మోతిరామ్ తదితరులున్నారు.

### భారే గూడెంలో గాలికుంటు
## వ్యాధి టీకాలు ప్రారంభం



**బెజ్జూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండలం బారెగూడెం గ్రామంలో బెజ్జూరు పశువైద్యాధికారి రాకేష్ ఆధ్వర్యంలో భారగూడెం సర్పంచి తెలి సుశీల మంగళవారం గాలి కుంటు టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గాలికుంటు వ్యాధి టీకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, రైతులు పశువులకు టీకాలు వేయించి పశువులను కాపాడుకోవాల్సింది గా కోరారు. కార్యక్రమంలో బెజ్జూర్ పశువైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ కుడిమత జితేందర్, గోపాలమిత్ర మనోహర్, నాయకులు బాపు రైతులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆందోళన

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
బాసర ఐఐఐటీలో ఇటీవల ఒక విద్యార్థి మృతి ఘటన చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఆసుపత్రి నిర్లక్ష్యం, తగిన వైద్య సదుపాయాల లేమి కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి విద్యార్థులు ఏబీ3 భవనంలోని వీసీ చాంబర్ వద్ద నిరసన చేపట్టారు. క్యాంపస్‌లో మెరుగైన ఆసుపత్రి సదుపాయాలు, సమయానుకూల వైద్య సేవలు, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదు. ప్రతి విద్యార్థికి సరైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంది" అని విద్యార్థులు పేర్కొన్నారు. ఇది కేవలం కొంతమంది విద్యార్థుల సమస్య కాదని, మొత్తం విద్యార్థుల బాధ్యతగా భావించి అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఆసుపత్రిని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**కుభీర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. రోగులకు అందుతుల సేవలు ఆసుపత్రిలో మండల కొడతా హాజరు పట్టిక తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు ఉపాధి హామీ నర్సరీ తనిఖీ చేసి మొక్కల రక్షణకు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాగర్ రెడ్డి అధికారులు ఉన్నారు.



## ప్రజాసేవలో సబ్బని అరుణ్ కుమార్



**బెల్లంపల్లి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని 2వ వార్డు ప్రజల చిరకాల వాంఛ అయిన తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గత కొంత కాలంగా నీటి ఎద్దడితో అల్లాడుతున్న వార్డు వాసుల కష్టాలను చూసి చలించిపోయిన బిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్, 2వ వార్డు ఇంచార్జ్ సబ్బని అరుణ్ కుమార్

### సొంత ఖర్చుతో బోర్వెల్ వేయించి నీటి కష్టాలు తీర్చిన వైనం

ఉదారత చాటుకున్నారు. 2వ వార్డులో నీటి సరఫరా సక్రమంగా లేక, ఉన్న బోర్లన్నీ ఎండిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అధికారులు, పాలకుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో ప్రజల అవస్థలను గమనించిన అరుణ్ కుమార్, ప్రభుత్వంపై ఆధారపడకుండా తన సొంత నిధులతో వార్డులో కొత్తగా బోర్వెల్ వేయించారు. బోర్వెల్ పడి, నీళ్లు సమృద్ధిగా వస్తుండటంతో వార్డు ప్రజల ఆనందానికి అవధులు లేవు. "వేసవి రాకముందే నీటి కోసం కిలోమీటర్ల మేర నడవాల్సి వచ్చేది, మా కష్టాలను గుర్తించి సొంత ఖర్చుతో నీటి సౌకర్యం కల్పించిన అరుణ్ కుమార్ కి రుణపడి ఉంటాం" అని స్థానిక మహిళలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాసేవే నా లక్ష్యం: అరుణ్ కుమార్**

ఈ సందర్భంగా సబ్బని అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల కళ్ళలో ఆనందం చూడటం కంటే మించిన తృప్తి మరొకటి లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, యువజన విభాగం సభ్యులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడవిలో అగ్నిప్రమాదాలతో పర్యావరణానికి ముప్పు



**కాసిపేట, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
అడవిలో అగ్ని ప్రమాదాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ బి ప్రవీణ్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని ముత్యంపల్లి ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో పెద్దాపూర్, కోలంగూ తదితర గ్రామాల్లో అడవిలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ.. అటవీ రక్షణలో భాగంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ లైన్లు చేయడం,. ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ బ్లోవర్లతో నిప్పు ఆర్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ జరిగే నష్టం చాలా పెద్దదని, వన్యప్రాణుల ఆవాసం చెదిరి, విలువైన వృక్ష సంపద కనుమరుగు అవుతుందన్నారు. అలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజల్లో చైతన్యం వస్తే అడవిలో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చన్నారు. పశువుల కాపరులు తమ వెంట గొడ్డళ్లు తీసుకెళ్లరాదని, చిన్న చిన్న చెట్లను మేత కోసం నరకడం నేరమని, చట్ట పరమైన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మహేశ్, ఉపాధి హామీ కార్మికులు, గ్రామస్తులున్నారు.




### జిల్లా పోలీస్ శాఖలో
## 'మత సామరస్య' విందు

**ప్రజల సేవలో పోలీసులంతా ఒక్కటే!**
**రంజాన్ క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక**
**సోదర భావంతో మెలగాలని ఎస్పీ అఖిల్ మహాజన్**
**ఐక్యమత్యంగా ఉంటూ శాంతిభద్రతలు కాపాడాలి**
**పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సిబ్బందికి ఇఫ్తార్ విందు**
**సిబ్బందికి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ.**
**భక్తిశ్రద్ధలతో ఇఫ్తార్ ప్రార్థనలు.. సిబ్బందితో కలిసి విందులో పాల్గొన్న అదనపు ఎస్పీలు, అధికారులు**

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ముస్లిం పోలీస్ సిబ్బంది కి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రంజాన్ మాసం క్రమశిక్షణకు ద్రాతృత్వానికి ప్రతిక అని తెలియజేశారు. సిబ్బంది అందరూ సోదర భావంతో ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండాలని, శాంతి సామరస్యాలతో సంతోషకర జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థలో మతసామరస్యాన్ని పెంపొందించే విధంగా పండుగల నిర్వహణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రార్థనలో అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు. కలిసికట్టుగా ప్రజల సేవల కోసం శాంతిభద్రతలను పరిరక్షిస్తూ కృషి చేద్దామన్నారు. అనంతరం సిబ్బందితో కలిసి భోజన కార్యక్రమాన్ని నిర్వహించి పాల్గొన్నారు. సిబ్బంది అందరికీ ముందుగానే పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి సురేందర్ రావు, పి మౌనిక, డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అదనపు కలెక్టర్ సేవలు ప్రశంసనీయం





**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారిగా పని చేసిన దీపక్ తివారి సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వికారాబాద్ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారికి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్‌గా దీపక్ తివారి రెండు సంవత్సరాల 8 నెలల పాటు సుదీర్ఘకాలంగా జిల్లాలో పని చేసి జిల్లా అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు., ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారిగా విద్యారంగం అభివృద్ధికి ఎన్నో చర్యలు తీసుకున్నారని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని, ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాన్నారు. అధికారులను సమన్వయం చేసుకొని జిల్లా అభివృద్ధి నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి చేశారని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో అదనపు కలెక్టర్‌గా, ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారిగా పని చేసిన కాలంలో అధికారుల సహాయ సహకారాలు లభించాయని చెప్పారు. అధికారుల సమన్వయంతో శాసన సభ, పార్లమెంట్, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జిల్లా అధికారులు, విద్యాధికారులు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.



## ఎంబి రికార్డులు
# త్వరగా పూర్తి చేయాలి
### డీఆర్‌డీవో పీడీ దత్తారావ్

**జైనూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల ఎంబీ రికార్డులు త్వరగా పూర్తి చేయాలని డీఆర్‌డీవో పీడీ దత్తారావ్ అన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో మంగళవారం సర్పంచ్ కొడప ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం కొనసాగుతున్న మార్చి నెలకు సంబంధించిన ఎండీలు పూర్తి చేసి బిల్లులు నమోదు చేసిన వెంటనే వాటిని మంజూరు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి హామీ పథకం ఎంతో ఉప యోగ పడుతుంద చెప్పారు. కూలీలకు నిత్యం పనులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా 2024-2025 సంత్సరానికి గాను నిర్వహించిన ప్రజావేదికలో సీసీటీలు, డ్రైవర్షన్ ట్రెంచెస్, హార్టీకల్చర్, పీటీసీ తదితర రకాల పనులు నిర్వహించిన వాటిపై తనిఖీ చేపట్టారు. పనుల నిర్వాహణ సక్రమంగా లేక పోవడం, పలు చోట్ల చెట్లు ఎండి పోవడంతో దీనికి బాధ్యులైన సిబ్బంది నుంచి రూ. 2.23 లక్షలు రికవరీ చేయాలని దత్తారావ్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏపీవో నగేష్, ఉపాధి హామీ సిబ్బంది, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు
### మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్



**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

కార్పొరేషన్‌లో అన్ని వీధుల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టి పిచ్చి మొక్కలు, డ్రైనేజీల్లో చెత్త చెదారం తొలగించి శుభ్రం చేయిస్తున్నామని మేయర్ ధర్ని మధుకర్ తెలిపారు. 9వ డివిజన్ సీతారాంపల్లిలో మంగళవారం నిర్వహించిన శుభ్రత- ప్రతీ ఒక్కరి ఆర్యోగ భద్రత స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం మేయర్‌తో పాటు కా ర్పొరేటర్లు పర్యవేక్షించారు. సీతారాంపల్లి మురుగు కాలువ పూడిక తీత, పిచ్చి మొక్కల తొలగింపు పనులు చేయించారు. వీధుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేయాల్సిన పనులను సిబ్బందికి సూచించి త్వరగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని డివి జన్లలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ సుర్మిళ్ల సౌమ్య-వేణు, మాజీ సర్పంచు తేలేటి కిష్ట య్య, నాయకులు మహేష్, డివిజన్‌లోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందు పాల్గొన్న
# మైనార్టీ గురుకులాల ఛైర్మన్

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి, గ్రంథాలయ ఛైర్మెన్ అర్జుమాండ్ హైదరాబాద్ వెళ్లి హజ్ హౌస్, ఈద్గా కొరకు స్థలం కేటాయించాలని విన్నవించడంతో సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి వక్ఫ్ స్థలం నుండి హజ్ హౌస్‌కు రెండు ఎకరాలు, ఈద్గాకు 5 ఎకరాల స్థలాన్ని మం జూరు చేయించిన ప్రొసిడింగ్ పత్రాలను వైస్ చైర్మన్, గ్రంథాలయ ఛైర్మెన్లకు అందజేశారు.



**తిర్యాణి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

## బాలికలకు హెచ్‌పీవీ
# వ్యాక్సిన్ అందించాలి

జిల్లాలో 9 నుంచి 14 సంవత్సరాల లోపు గల బాలికలకు ప్రతి ఒక్కరికి హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించాలని కలెక్టర్ కె.హరిత అన్నారు. మండల కేంద్రంలోని చింతపల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను నీతి ఆయోగ్ కేంద్ర ప్రతినిధి ఆష్మా శర్మతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, రోగుల వార్డులు, మందుల నిలువల గది, ప్రసూతి పట్టికను పరిశీలించి నెలలో జరుగుతున్న ప్రసవాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స కొరకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే వారికి శుద్ధజలం అందించే ఆర్‌వో ప్లాంట్‌ను వెంటనే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 9 సంవత్సరాల నుంచి 14 సంవత్సరా లలోపు బాలిక లకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించాలని చెప్పారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భా శయ క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా నిరోధించవచ్చని తెలిపారు. అనంతరం విజయ నగరం కాలనీలో నిర్మిస్తున్న జంగుబాయి మండల సమాఖ్య భవన నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆమె వెంట గిరిజన సంక్షేమా ధికారిణి రమాదేవి, ఎంపీడీవో మల్లేష్, ఏపీఎం శ్రీనివాస్, వైద్య సిబ్బంది, సంపూర్ణత అభియాన్ జిల్లా సమన్వయకర్త బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై
# అసెంబ్లీ వద్ద బీజేపీ నిరసన



**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

రైతుల సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కిసాన్ మోర్చా నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపూర్ణ రుణ మాఫీ అమలు చేయాలని, నిలిచిపోయిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్రంలో పీ ఎం ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కులు సాధించేదాకా పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# పరిశుభ్రతపై ఇంత నిర్లక్ష్యం ఎందుకు..!



**కుభీర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

పరిశుభ్రతపై ఇంత నిర్లక్ష్యం ఎందుకని.. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ముఖ్య ఉద్ధ్యేం పరిశుభ్రతేనని నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను మందలించారు. మంగళవారం నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని నర్సరీని ఆయన సందర్శించారు. అక్కడే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారం, అపరిశుభ్రతను చూసిన ఆయన ఎంపీఓ పంచాయతీ కార్యదర్శులపై ఫైర్ అయ్యారు. జీపీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లతో పనులను చేయించుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్చార్జి హెచ్‌ఎంను ఆదేశించారు. అంతకుముందు నర్సరీని పరిశీలించినప్పుడు ఇంతవరకు పాలిథిన్ కవర్లలో ఇంకా విత్తనాలు విత్తుకోలేదని నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరిత గతిన విత్తనాలు విత్తాలని సూచించారు. అనంతరం అక్కడ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన



ఔట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించి మందుల స్టాకును అడిగి తెలుసుకున్నారు. గదులకు వెళ్లి పలువురు పేషంట్లతో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కాంటింజెంట్ వర్కర్లైన సూది గంగాధర్, దిగంబర్ తమకు ఐదు నెలలుగా వేతనాలు అందడం లేదని.. చాలీచాలని వేతనంతో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా శాఖల అధికారులతో ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ సాయినాథ్, ఎంపీఓ భీమేష్, ఏపీవో హర్లాల్, డాక్టర్ విజేష్, ఏపీఎం దత్తాత్రి, ఈజీఎస్ ఐకెపి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 'గాలికుంటు' టీకా వేయించాలి

**తిర్యాణి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ కె హరిత అన్నారు. తిర్యాణి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా 474 పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ యువ ప్రొఫెషనల్ అధికారి ఆష్మాశర్మ, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందాలి







- పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్ కుమార్ దీపక్
- సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశం
- చెత్తను రోడ్లపై వేస్తే కఠిన చర్యలు
- గ్రామాల్లో పారిశుధ్యంపై పకడ్బందీ నిఘా ఉంచాలి
- ప్రతి ఇల్లూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- లక్షెట్టిపేటలో అమృత్ పనులను పరిశీలించిన కలెక్టర్

**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టి పేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజతో కలిసి సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎండాకాలం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వెంకట్రావుపేట, దౌడపల్లి, చందారం గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పట్టాలని, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. గృహాలు, వ్యాపార సముదాయాల వద్ద చెత్తను రోడ్లపై, మురుగు కాలువలలో వేయకూడదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ పథకం నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు నిరంతరంగా నీటిని అందించేలా కార్యచరణ రూపొందించాలన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సాగుతో మరింత ఆరోగ్యం



**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రకృతి వ్యవసాయ సాగుతో ప్రజల జీవన ప్రమాణాన్ని మరింత పెంపొందించవచ్చని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాలలో జాతీయ మిషన్ ఫర్ ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అందించి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సాగులో సహజ సిద్ధమైన సేంద్రియ ఎరువులు, సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు సాధించవచ్చని, తద్వారా ప్రజలకు మరింత ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించి అధిక దిగుబడి సాధించేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాల పాటు ప్రకృతి వ్యవసాయ సాగు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, ప్రకృతి వ్యవసాయ రైతు కొట్టె రవీందర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 రైతువేదికలలో 1 వేయి 875 మందితో వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పథకం పురోగతి దిశగా జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆత్మ చైర్మన్ సింగతి మురళీ, కార్పొరేటర్లు రాజన్న, బియ్యాల త్రివేణి, కమల, లగిశెట్టి రాజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పగలు వీధి లైట్లు వెలగకుండా నియంత్రించాలి

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీలో పగటి పూట విద్యుత్ దీపాలు వెలగకుండా నియంత్రించాలని కలెక్టర్ హరిత అన్నారు. మండలంలోని చిర్రకుంట, పాడిబండ గ్రామ పంచాయతీలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. పగటిపూట వీధి దీపాలు వెలుగుతుండడాన్ని గమనించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శిని పిలిచి వీధి దీపాలు వెలుగుతుండడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే విద్యుత్ తీగల మరమ్మతులు చేపట్టి నియంత్రణ బోర్డులు బిగించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్‌కు ఫోన్ ద్వారా జిల్లాలోని గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో పగటిపూట విద్యుత్ దీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచారాన్ని సర్పంచ్‌లు, కార్యదర్శులకు వాట్సాప్ ద్వారా సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు.

# నిర్మల్ జిల్లాలో గ్యాస్ సిలిండర్‌ల కొరత లేదు

- ప్రజలు గ్యాస్ కొరత పుకార్లను నమ్మవద్దు
- ప్రజల సౌకర్యార్థం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 9100577132 ఏర్పాటు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో డొమెస్టిక్, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. అన్ని గ్యాస్ ఏజెన్సీలలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉందని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకున్నవారికి నిర్ణీత సమయంలోపల సిలిండర్లను ప్రజలకు డోర్ డెలివరీ చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు ఎవరికైనా గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఇబ్బందులు కలిగితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 91005 77132 ను సంప్రదించవచ్చునని వివరించారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ల ఏజెన్సీ లతో సమావేశం నిర్వహించి, ప్రజలకు సరిపడినన్ని సిలిండర్లను సాఫీగా పంపిణీ చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు గ్యాస్ కొరత అని వస్తున్న అసత్య వార్తలను, పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా జిల్లాలో గ్యాస్ కొరత ఉన్నట్లు తప్పుడు వీడియోలు, చిత్రాలు వైరల్ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటమన్నారు.



## ఆడుకుంటూ...
# అనంతలోకాలకు

**తండ్రి అజాగ్రత్త పసిపాప ప్రాణం తీసింది!**
**పెళ్లి కోసం సొంతూరికి వచ్చి**
**శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబం**

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

బాయ్ నాన్న..! ఈ లోకాన్ని వదిలి వెళ్తున్నా..! జన్మనిచ్చావ్..! అంతలోనే నీ కూతురు మరణానికి కారణమయ్యావ్..! ఈ విషాదకర ఘటన నిర్మల్ జిల్లా తానూరు మండలంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే, నిర్మల్ జిల్లా తానూరు మండలం బోరేగాం గ్రామానికి చెందిన బాలేరావ్ అవదుత్-సుష్మ గత కొంత కాలంగా వలస నిమిత్తం సిటీ కెళ్లారు. కాగా, చుట్టాల పెండ్లి కోసం తన ఇద్దరు కుమార్తెలతో స్వగ్రామం బోరేగాం వచ్చారు. సోమవారం ఇంటి దగ్గర ఉన్న కారును చెట్టు కింద నీడలో పెట్టేందుకు రివర్స్ తీసే క్రమంలో గమనించని తండ్రి తప్పిదం వల్ల తన చిన్న పాప, 16 నెలల పసికందు శ్రీయంశి టైర్ కింద పడి తీవ్రంగా గాయపడింది. గమనించిన వెంటనే భైంసా ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే మృతి చెందింది. ఈ విషాదకర ఘటన కుటుంబీకులు, బంధువులను చిదిమివేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై జూబెర్ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేకు ఘన నివాళి

**ఖానాపూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మాజీఎమ్మెల్యే అజ్మీర గోవింద నాయక్ అంత్యక్రియలో నిర్మల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డి రేఖ శ్యాం నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొని ఆయన మృతదేహంపై పుష్పగుచ్చం వేసి నివాళులు అర్పించారు.

# ఆత్రం సమ్మక్క కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి

**బెజ్జూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఆత్రం సమ్మక్క కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదివాసి కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోయం చిన్నయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆదివాసి సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కొండపల్లి గ్రామంలో సమ్మక్కను గొంతు నమిలి హత్యచేశారని.. సమ్మక్క కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం రూ. 25లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో కుల హత్యలు, ఈ లోకంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పాస్టర్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడికి శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మండల అధ్యక్షుడు కోరుత తిరుపతి, మహిళా అధ్యక్షురాలు అమృత, సర్పంచ్‌లు శ్రీహరి, సాయి కృష్ణ పాల్గొన్నారు.



## స్పష్టమైన ఓటరు జాబితా తయారీకి
# బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు దేశ్ పాండే లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం త్వరలో ప్రారంభం కాబోతుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ పార్టీ తరఫున బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని తెలిపారు.



ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా 2002 ఓటర్ జాబితాకు 2025 ఓటర్ల జాబితాను మ్యాపింగ్ చేసి ఎలాంటి పొరపాట్లు లేని ఓటరు జాబితా సిద్ధం చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మరణించిన, షిఫ్ట్ అయిన ఓటర్లను జాబితా నుంచి తొలగించడంలో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించడం ద్వారా సహకరించాలని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లుగా నియమించబడిన వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డబల్ ఓటు ఎవరికైనా ఉన్నట్లయితే వారు స్వచ్ఛందంగా తమ ఒక ఓటును తొలగించుకోవాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.





### నేడు భైంసాలో
## పోలీసుల ప్రజావాణి

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
భైంసా పట్టణంలో నేడు పోలీసుల ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు. ఏఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే వెంటనే తమకు సమర్పించాలని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.

## చేతిపంపు మరమ్మత్తులు



**కౌటాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
కౌటాల మండలంలోని తాటినగర్ గ్రామంలో చేతి పంపు చెడిపోవడంతో నెలకొన్న మంచినీటి సమస్యను గ్రామస్తులు సర్పంచ్ కత్కర్ అనీల్ దృష్టికి తీసుకు వచ్చారు. సర్పంచ్ అనీల్, ఉప సర్పంచ్ సజన్ వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని, పంపును మరమ్మత్తు చేయించారు. దీంతో గ్రామ ప్రజల నీటి ఇబ్బందులు తొలగిపోయాయి. గ్రామస్తులు సర్పంచ్, ఉప సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువకుడి బలవన్మరణం

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలంలోని సాలెగూడ గ్రామానికి చెందిన బామనే రాకేష్ (24) అనే యువకుడు మద్యం వ్యసనానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. 16న రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయిన రాకేష్, మరుసటి రోజు ఉదయం ఇంటి సమీపంలోని చెట్టువద్ద మృతదేహంగా కనిపించాడు. మోనోసిల్ అనే పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సమస్యలను పరిష్కరించాలని ఆశా కార్యకర్తల ధర్నా



**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చిం చాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు 48 గం టల దీక్ష చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న ఆశ వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం జాతీయ రహదారిపై ఆర్డిఓ కార్యాలయం వద్ద గంటసేపు ఎండలో కూర్చున్న ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. తమకు న్యాయం జరగకపోతే ఎమ్మెల్యే ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ విషయా న్ని తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ అక్కడికి చేరుకొని వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెస్తామని హామీ ఇవ్వడంతో ఈ ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజాత సురేష్ చంద్రకళ రాజమణి ఉన్నారు.

**సీఐటీయు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఆశా వర్కర్ల ధర్నా**
ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం కలెక్టరేట్ ముందు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సీఐటీయు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ సమ్మక్క తో కలిసి మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న జీతాలు, లెప్రసీ, ఎండిపి డబ్బులు చెల్లించాలని, ఏఎన్సి టార్గెట్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అనితకు వివిధ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియ న్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డులను సన్మానించిన ఎస్పీ

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా పోలీస్ శాఖలో దీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు హోంగార్డులను జిల్లా ఎస్పీ నితికా పంత్ ఘనంగా సత్కరించారు.కాగజ్నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన 1984 బ్యాచ్కు చెందిన సూర్యం, 1989 బ్యాచ్కు చెందిన బిక్ష పతి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వారికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిబద్ధతతో సేవలందించిన సూర్యం, బిక్షపతి కృషి ప్రశంసనీయమని అన్నారు. సేవాకాలంలో చూపిన క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హోంగారడ్స్ ఆర్ఐ విద్యాసాగర్, ఆర్ఐ అడ్మిన్ వామనమూర్తి పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీ

**బెల్లంపల్లి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టంలోని హోటళ్లు, రెస్టారెంట్ల టిఫిన్ తదితర తినిబండార వ్యాపార సముదాయాలను మంగళవారం బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తనిఖీ చేశారు. బజార్ ఏరియా, కాల్ టెక్స్ ఏరియాలో ఈ తనిఖీలు చేశారు. అరేబియన్ క్లాసిక్ నైట్స్ మండి , అబ్దుల్ రెహమాన్ మండి హౌస్, బజార్ ఏరియాలోని వినాయక టిఫిన్, బిర్యాని హోటళ్లను, రెస్టారెంట్లను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి పరిశుభ్రతా ప్రమాణాలను పాటించకుండా అపరిశుభ్ర పరిస్థితుల్లో నిర్వహిస్తున్న వివిధ హోటల్స్, టిఫిన్ సెంటర్లకు కలిపి రూ.20,000 జరిమానా విధించారు. యజమానులకు పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. నిర్లక్ష్యం పునరావృతం అవుతే దుకాణాలను స్వాధీనం చేసుకుని, మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకొంటామని ఆయన స్పష్టం చేశారు.

## కరివేపాకు తింటే
# ఎంతో ఆరోగ్యం



కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను

**» జుట్టు రాలడానికి ఇది అద్భుత నివారణ**

కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి..

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది :**
ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

**శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది :**
కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :**
కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది.



# విడుదలకు ముందే రూ.130 కోట్లు..



బాక్సాఫీస్ వద్ద మరోసారి కలెక్షన్ల వర్షం సృష్టించేందుకు 'ధురంధర్ 2' సిద్ధమవుతోంది. రణవీర్ సింగ్  ప్రధాన పాత్రలో, దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డులు కొల్లగొడుతోంది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రం, కేవలం అడ్వాన్స్ సేల్స్ ద్వారానే వంద కోట్ల క్లబ్‌లో చేరి అందరినీ ఆశ్చర్యపరిచింది. పెయిడ్ ప్రివ్యూల్లోనే కోట్లు వసూలుచేస్తోంది. ఈ కలెక్షన్లు చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం ఏ స్థాయిలో ఉండనుందో తెలుస్తోంది.భారీ అంచనాల మధ్య ఉగాదికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఒకరోజు ముందుగానే పెయిడ్ ప్రివ్యూలు ఉండనున్నాయి. దీంతో దీని టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడైనట్లు తెలుస్తోంది. ప్రివ్యూల ద్వారా రూ.40.54 కోట్లు, మొదటిరోజు అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.29 కోట్లు వచ్చాయని సినీ వర్గాలు వెల్లడించాయి  వీటితో పాటు ఓవర్సీస్‌లో సుమారు రూ.60 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయని సమాచారం. దీంతో మొత్తంగా ఈ సినిమా విడుదలకు రెండు రోజుల ముందే రూ.130 కోట్లు తన ఖాతాలో వేసుకున్నట్లు తెలుస్తోంది

# 'పెద్ది'లో తారల సందడి!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. ఈ సినిమా పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్నాయి. కాగా ఈ సినిమా ప్రచార కంటెంట్ కారణంగా ఇప్పటికే భారీ బజ్‌ను సొంతం చేసుకుంది. ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కావాల్సి ఉంది. ఈ సినిమాలోని ఓ ప్రత్యేక గీతానికి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ప్రత్యేక గీతంలో పలువురు నటీమణులు కనిపించనున్నారు.ఇందుకోసం నటీమణుల ఎంపికపై దర్శకుడు బుచ్చిబాబు దృష్టి సారించారట. ఒకవేళ ఈ వార్త నిజమైతే, స్టార్ హీరోయిన్స్ ఈ సాంగ్ లో కనిపిస్తే.. కచ్చితంగా ఈ సినిమాపై ఉన్న అంచనాలు ఇంకా రెట్టింపు అవుతాయి. ఇక ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ పెద్దిలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మించింది. మైత్రి మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పించాయి.ఇక ఈ సినిమా క్లైమాక్స్ విషయానికి వస్తే.. ఓ భారీ ప్రమాదం కారణంగా హీరో పాత్రకి కాళ్ళు పోతాయని.. అయినప్పటికీ రన్నింగ్ లో హీరో ఛాంపియన్ అవుతాడని.. సినిమా చాలా ఎమోషనల్ గా ఉంటుందని వార్తలు వస్తున్నాయి. కాగా, ఇప్పటి వరకూ చరణ్ నుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా చాలా భిన్నంగా ఉండబోతుందట.



# రాశి ఖన్నా నెక్స్ట్ టార్గెట్?

మనం సినిమాలో కామియో పాత్ర పోషించి.. అలా వచ్చి ఇలా మెరిసిన రాశి ఖన్నా ఊహలు గుసగుసలాడే చిత్రంలో శ్రీ సాయి శిరీష ప్రభావతి అలియాస్ ప్రభ క్యారెక్టర్ లో మెరిసి అందరి దృష్టిని ఆకట్టుకుంది. సింపుల్ స్మైల్ తో మెస్మరైజ్ చేసిన ఈ సొట్ట బుగ్గల సుందరి మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత జోరు . జిల్ . శివ . బెంగాల్ టైగర్, సుప్రీం, హైపర్, జై లవకుశ , రాజా ది గ్రేట్ అంటూ పలు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్న రాశి ఖన్నా 2017లో తొలిసారి విలన్ అనే మలయాళం చిత్రంలో నటించి మలయాళ సినీ పరిశ్రమకు పరిచయమైంది.మళ్లీ తెలుగులో అవకాశాలు అందుకుంటూ ఆక్సిజన్, టచ్ చేసి చూడు, తొలిప్రేమ, శ్రీనివాస కళ్యాణం ఇలా పలు చిత్రాలు చేసిన రాశిఖన్నా చివరిగా 2022లో వచ్చిన థాంక్యూ సినిమా తర్వాత మళ్లీ కనిపించలేదు . ఇక తమిళ్, హిందీ చిత్రాలలోనే నటిస్తూ బిజీగా మారిన.. ఈమె మళ్లీ 2025లో సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన తెలుసు కదా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో ప్రేక్షకులను మాయ చేయడానికి సిద్ధమయ్యింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్లో వస్తున్న ఈ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో మరో హీరోయిన్ శ్రీ లీల తోపాటు నటిస్తోంది.మార్చి 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఆ ఈవెంట్లో శ్రీ లీల తో పాటు రాశి ఖన్నా కూడా సందడి చేశారు. ముఖ్యంగా తన గ్లామర్ టచ్ తో ఉస్తాద్ ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది రాశిఖన్నా. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన లెహంగాను ధరించి.. అందుకు తగ్గట్టుగా జువెలరీతో మరింతగా ఆకట్టుకుంది. ఇకపోతే నైట్ ఈవెంట్లో తన దుస్తులతో ఈవెంట్ కే స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిందని చెప్పవచ్చు. లెహంగాను చేతులతో పట్టుకొని.. స్టేజ్ పైకి అడుగులు వేస్తూ పదహారణాల తెలుగమ్మాయిలా అందరి దృష్టిని ఆకర్షించింది రాశి ఖన్నా. ఇక ఆ ఫోటోలను ఇప్పుడు తాజాగా తన ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు. సింపుల్ స్మైల్ తో తన గ్లామర్ టచ్ తో ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొచ్చింది ఈ లేడీ బ్యూటీ.మరొకవైపు ఈ సినిమా ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటుంది. రాశిఖన్నా.. ఈ సినిమా కథ వినకుండానే కేవలం పవన్ కళ్యాణ్ కోసం ఓకే చేశానని చెప్పిన ఈమె.. తెలుగు ఇండస్ట్రీలో అలాంటి అవకాశం మరి ఎవరికి ఇస్తారు అని అడగగా.. వెంటనే మహేష్ బాబు అని చెప్పేసింది. ఇక త్వరలోనే ఆ కల కూడా నెరవేరాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



# బరితెగించిన మెడికల్ మాఫియా..!



- ఉమ్మడి జిల్లాలో మెడికల్ మాఫియా మాయాజాలం
- పల్లెలకు విస్తరించిన వ్యాపారం
- నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా మెడికల్ షాపులు..
- అర్హత లేని సిబ్బందితో నడుస్తున్న ఫార్మసీలు
- డాక్టర్ల చీటి లేకున్నా యథేచ్ఛగా వివిధ రకాల మందుల విక్రయం
- ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రైవేట్ ఆసుపత్రుల భారీ ఆఫర్లు
- మామూళ్ల మత్తులో అధికారులు
- నామమాత్రపు తనిఖీలు..

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మెడికల్ మాఫియా రోగులను రకరకాలుగా దోపిడీ చేస్తోంది. పలు ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలు సంపాదనే ధ్యేయంగా సిండికేట్‌గా మారాయి. చిన్న, పెద్ద హాస్పిటల్ అనే తేడా లేకుండా ముందే ధరలను నిర్ణయించుకొని ఒకేరకంగా వసూలు చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలకు కమీషన్లు ఇస్తూ దందా కొనసాగిస్తున్నాయి. రోగి ఆస్పత్రిలో చేరితే యాజమాన్యాలకు పండుగే అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. మరోవైపు హాస్పిటల్‌కు అనుబంధంగా సొంతంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ డాక్టర్ ద్వారా నాణ్యత లేని మందులను రాయిస్తూ లాభాలను ఆర్జిస్తున్నాయి. తమకు ఎక్కువ లాభం ఉండే, నాసిరకమైన లోకల్ కనీసం ఐదు నుంచి పది రకాలు రాయాలని డాక్టర్లను యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది వైద్యులు ప్రత్యేకంగా సిబ్బంది నియమించుకొని మరి పల్లెల్లో మందుల విక్రయాలకు తెరతీశారు.**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో మెడికల్ షాపుల దందా అడ్డగోలుగా సాగుతోంది. సంబంధిత షాపుల నిర్వాహకులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ధనార్జనే ధ్యేయంగా తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 600లకు పైగా మెడికల్ షాపులు నడుస్తుండగా వాటిల్లో చాలా వరకు నిబంధనలను పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొనుగోలు చేసిన మందులకు కనీసం బిల్లులు కూడా ఇవ్వకుండా విక్రయాలు చేపడుతున్నారు. యాంటిబయాటిక్ మందులను డాక్టర్ల సూచనల మేరకు మాత్రమే ఇవ్వాల్సివుంటుంది. కానీ షాపుల నిర్వాహకులు తమ ఇష్టారీతిన వ్యవహరిస్తూ యాంటిబయాటిక్ మందులను ఇస్తున్నట్లు సమాచారం. దీంతో అనవసరంగా యాంటిబయాటిక్ మందులు వాడిన వారు సైడ్ ఎఫెక్ట్స్ వల్ల కొత్త రోగాల బారిన పడుతున్నారు.

**మెడికల్ షాపును నిర్వాహించాలంటే,,**

డ్రగ్ అండ్ కాస్మోటిక్ యాక్టు-1940, ఫార్మసీ యాక్టు-1948 ప్రకారంగా బీ ఫార్మసీ లేదా ఎం ఫార్మసీ పూర్తి చేసిన వారు మాత్రమే మెడికల్ షాపులను నిర్వహించాల్సి వుంటుంది. షాపు పర్మిషన్ తీసుకునే సందర్భంలో సంబంధిత పార్మసిస్టుల సర్టిఫికెట్లతోపాటు వ్యక్తిగత గుర్తింపు కార్డు ప్రతులు, చిరునామా తదితర వివరాలు దరఖాస్తుతో అను సంధానం చేసి డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సమర్పించాల్సి వుంటుంది. అనంతరం సంబంధిత అధికారుల నుంచి అనుమతులు మంజూరైన తర్వాతే షాపులను నిర్వాహించాల్సి వుంటుంది.

**ఫార్మసిస్టులు లేకుండానే మందుల విక్రయాలు...**

జిల్లాలోని పలు మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు లేకుండానే విక్రయాలు చేపడుతున్నారు. కనీసం ఫార్మసిస్టు పర్యవేక్షణలోనైనా మందులను ఇవ్వాల్సివుండగా 10వ తరగతి, ఇంటర్ అర్హత కల్గిన వారితో మందుల విక్రయాలు చేపడుతున్నారు. ఫార్మసీ పూర్తిచేసిన వారి సర్టిఫికెట్లతో షాపుల నిర్వాహకులు తమ దందాను సాగిస్తున్నారు. ఇందుకు సంబంధిత ఫార్మసిస్టులకు యేడాదికి రూ.15వేల నుంచి రూ.20వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది.

**పట్టించుకోని అధికారులు..**

షాపుల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేకుండానే అడ్డదారిన పర్మీషన్లు పొందుతూ తమ దందాను సాగిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు తమ ప్రాథమిక చికిత్స కేంద్రానికి పక్కన వేరే వారి పేరిట మెడికల్ షాపును నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇంత జరుతున్నా సంబంధిత ఔషద నియంత్రణ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, సంబంధిత షాపుల నిర్వాహకుల నుంచి మామూళ్లు ముడుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వీటిపై నియంత్రణ కరువైంది. పేదల అవసరం ఆసరా చేసుకుని మెడికల్ షాపుల యజమానులు డాక్టర్లలా సలహాలు ఇస్తూ అడ్డగోలుగా మందులు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా యథేచ్ఛగా నకిలీ మందుల దందా సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో సుమారు 300 పైగా మెడికల్ షాపులు ఉండగా వీటిలో చాలా వరకు ఫార్మాసిస్టులు లేకుండానే విక్రయాలు చేస్తున్నారు. రోగి మెడికల్ షాపులకు వెళ్లి జబ్బు పేరు చెబితే ఇంటర్మీడియట్ కూడా చదవని వారు మనకు మందులు ఇస్తున్నారు. కనీసం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ కూడా అవసరం లేదు. ఏ మందులు ఎన్ని రోజులు వాడాలో మెడికల్ షాపుల నిర్వహకులే చెబుతారు. ఈ విధంగా కొమురం భీం ఆసిఫాబాద్ గిరిజన జిల్లాలో మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలుగా బిజినెస్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికా రులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**పట్టించుకోని అధికారులు..**

వెనుకబడిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మెడికల్ షాపులపై జౌషధ నియంత్రణ అధికారుల నిఘా కొరవడింది. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎప్పుడూ వస్తారో.. ఎప్పుడూ తనిఖీ చేస్తారో తెలియకుండా ఉంది. ఏది ఏమైనా ఔషధ నియంత్రణ అధికారులు స్పందించి అర్హత లేకుండా మెడికల్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

మెడికల్ దందా..లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది..

**అధిక లాభాలు ఇచ్చే మందులే విక్రయం..**

నిర్మల్ జిల్లాలోనూ ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కేవలం ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపుల దందాను కొనసాగిస్తున్నారు. ఇందుకోసం మెడికల్‌లో అత్యధికంగా లాభాలు ఇచ్చే నాణ్యతలేని మందులను రోగులకు తెచ్చి ఆంటగడూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైద్యులు యాం టీబయాటిక్స్ సూచించినప్పుడు ఎందుకోసం రాశారో సదరు ప్రిస్క్రిప్షన్ లో రాయాల్సి దేనని గతంలో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాని ప్రకారమే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను ఎక్కడా పాటించడం లేదు. షాపులో ఏది అందు బాటులో ఉంటే అది.. దీనిపై ఎక్కువ లాభం ఉంటే ఆ మందుగానే రోగులకు ప్రతిపాదిస్తున్నారు. అలాగే ఎలాంటి అనుమతులు లేని కొన్ని మందులను సైతం గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు లేకుండానే మందుల అమ్మకాలు చేస్తున్నారు. అడ్డదారిన అనుమతులు పొందుతూ ఇష్టానుసారంగా మెడికల్ దందాను నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లోనైతే మెడికల్ షాపుల నిర్వాహకులే తమ షాపు పక్కనే ఆర్ఎంపీ డాక్టర్లను పెట్టి మెడికల్ షాపులను కొనసాగిస్తున్నారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు ఇస్తున్నారు. యాంటీబయాటిక్స్ తో పాటు రెండు మూడు రకాల ట్యాబ్లెట్లు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు.

**జ్వరం... జలుబు.. తలనొప్పి ఇలా ఏదైనా ప్రజలు నేరుగా మెడికల్ షాపునకు వెళ్ళి మందులు కొనుగోలు చేస్తున్నారు. డాక్టర్ ప్రిస్కిప్షన్, కనీసం ఫార్మసిస్ట్ లేకుండా మెడికల్ షాపు యజమానులు మందులు అందజేస్తున్నారు. యాంటిబయాటిక్స్‌తోపాటు రెండు, మూడు రకాల టాబ్లెట్లు ఇచ్చి ప్రజల అవసరాలను 'క్యాష్' చేసుకుంటున్నారు. మందులు వాడినా జబ్బు నయం కాకపోతే అప్పడు వైద్యులను సంప్రదిస్తున్నారు. ప్రజలు నేరుగా కొనుగోలు చేస్తుండడంతో మెడికల్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మెడికల్ షాపు వారు ఇచ్చే మందులతో తాత్కాలికంగా ఉపశమనం పొందుతున్నా దీర్ఘకాలికంగా దుష్పరిణామాలు ఉంటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.**

**లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది..**

నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు గల్లీ గల్లీకి పుట్టుకొస్తున్నాయి. మెడికల్ షాప్ బీ ఫార్మసీ పూర్తి చేసిన వారేఉంటూ మందులు ఇవ్వాలి. కానీ జిల్లాలో చాలా వరకు అద్దెకు సర్టిఫికెట్లు తెచ్చుకొని లైసెన్స్ తీసుకొని మెడికల్ దుకాణాలను నిర్వహిస్తున్నావారే అధికంగా ఉన్నారు. సంబంధిత శాఖ అధికారుల ఆశీస్సులతోనే దందా ఏ టెన్షన్ లేకుండా సాఫీగా సాగుతోందనే విమర్శలు ఉన్నాయి.

ఇప్పుడు చిన్న క్లినిక్ నుంచి నర్సింగ్ హోం వరకు ఎవరికీ వారే మెడికల్ షాపులు ఏర్పాటు చేసుకుని కాస్త అనుభవం ఉన్నవారితో మందులు అమ్మి క్యాష్ చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు ఇళ్లలో మెడికల్ షాపులను తలపించేలా అన్ని రకాల మందులను తమ వద్ద ఉంచుకు న్నారు. నిజానికి ఆర్ఎంపీల వద్ద ఏ మందులు ఉండకూ డదు. వారి వద్దకు వచ్చిన వారికి ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఇష్టాను సారంగా మందులు.. ఇంజక్షన్లు ఇస్తున్నారు. ఇటీవల వాంకిడి మండలంలో ఓ ఆర్ఎంపీ డాక్టర్ మందులు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు.



# జనాభా గణనపై పూర్తి అవగాహన అవసరం

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నిర్వహించనున్న ఇళ్ల గణన కార్యక్రమాన్ని పగడ్బందీగా చేపట్టేందుకు జనాభా గణన ఫార్మాట్లో ఉన్న ప్రతి అం శంపై అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ కె.హరిత సూచించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమం రెండవ రోజున కలెక్టర్ అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల గణనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అధికారులు ఫార్మాట్లోని ప్రతి అంశాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఎదుర్కొనే సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జనాభా గణనను డిజిటలైజేషన్ విధానంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, డీపీవో బిక్షపతి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

**బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా ఇవ్వాలి...**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తారని చెప్పారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు తమ తరఫున బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను అందించి సహకరించాలని కోరా రు. అలాగే మే నెలలో చేపట్టనున్న జాతీయ ఇళ్ల గణన కార్యక్రమానికి కూడా రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే వేటు...**

గృహ అవసరాలకు కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్‌లతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వినియోగితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై జిల్లా రెవెన్యూ, పౌరసరఫరాలు, మున్సిపల్ శాఖల అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ప్రస్తుతం జిల్లాలో ఎల్ పి జి, పెట్రోల్ కొరత లేదని తెలిపారు. ఎల్పీజీ గోదాముల, పెట్రోలు బక్కుల వద్ద స్టాకు వివరాలను పట్టికలో ప్రదర్శించాలని, కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోజుకు 2 వేల చొప్పున బుకింగ్ చేసుకున్న వారికి సిలిండర్లు అందించడం జరుగుతుందని, ప్రతిరోజు ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, పంపిణీ వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. విద్యా సంస్థలు, వసతి గృహాలు, గురుకులాల అవసరాలకు సరిపడా సిలిండర్లు అందిం చాలని, హోటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు ఎట్టి పరిస్థితులలో డొమెస్టిక్ సిలిండర్‌లను వ్యాపారానికి వినియోగించరాదని తెలిపారు. పెట్రోల్ బంకులలో పెట్రోల్‌ను ప్లాస్టిక్ క్యానులలో పోయరాదని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో 45 రోజులు, పట్టణ ప్రాంతాలలో 25 రోజుల సిలిండర్ల బుకింగ్ గడువు ఉందని, పత్రికలు, మీడియా/సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల కథనాలపై వెంటనే స్పందించి అదే రోజు జిల్లా పౌర సంబంధాల అధికారికి రిజాయిండర్లను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా, అగ్నిమాపక, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎల్‌పిజి డీలర్లు, పెట్రోల్ బంకుల యజమానులు పాల్గొన్నారు. రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ కె హరిత అన్నారు. తిర్యాణి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా 474 పశువులకు టీకాలు వేశారు. ఆష్మాశర్మ, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి పాల్గొన్నారు.

# 'అమృత్' పనులను వేగవంతం చేయండి

- వేసవిలో నీటి ఎద్దడి రానీయొద్దు
- నీటి ట్యాంకులు, పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం
- నస్పూర్‌లో మిషన్ వాత్సల్యనుపరిశీలించిన కలెక్టర్
- నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచన
- మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత పథకం క్రింద చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే గోవింద్

# నాయక్‌కు కన్నీటి వీడ్కోలు

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నేత అజ్మీర గోవింద్ నాయక్ సోమవారం తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన స్వగ్రామమైన మండలంలోని లింగాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన అంత్యక్రియల్లో మాజీ మంత్రులు జోగు రామన్న, ఇంద్రకరణ్ రెడ్డి, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్, నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీష్ రాథోడ్, ఆదిలాబాద్ జిల్లా నరేష్ జాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన అభిమానుల అశ్రునయనాల మధ్య గోవింద్ నాయక్ అంత్యక్రియలు జరిగాయి. ముందుగా గోవింద్ నాయక్ భౌతిక కాయానికి నేతలు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌లు పాడే మోస్తూ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.




# చిట్ ఫండ్ పేరిట భారీ మోసం

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో అక్షర చిట్ ఫండ్ పేరుతో కోట్లాది రూపాయల మోసానికి పాల్పడిన ఎండీ పేరాల శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుల నుంచి సుమారు రూ.99 లక్షలు సేకరించి, గడువు ముగిశాక రూ.1.11 కోట్లు చెల్లించకుండా పరారైనట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. నిందితుడిపై రాష్ట్రవ్యాప్తంగా 96 కేసులు ఉన్నాయని వెల్లడించారు. ఇలాంటి మోసపూరిత సంస్థల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె ఈ విషయం తెలిపారు. పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములపై కొందరు వ్యక్తులు అక్రమంగా కన్నేసి నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొందినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిపై రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగా అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పొందిన పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు వెల్లడించారు. అలాగే ఆక్రమణకు గురైన భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి స్వాధీనం చేసుకుని పారిశ్రామిక శాఖకు అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి అని, దానిని అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆక్రమణదారులపై కచ్చితంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ భూములపై ఆక్రమణలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే ప్రజలు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు.

# కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**కుభీర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో తెలంగాణ రెసిడెన్షియల్ కళాశాల, కేజీబీవీ కళాశాలలో ఇంటర్ ప్రవేశాల కోసం నిర్వహించి గురుకుల సెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని డానియల్ తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఈనెల 16 నుండి వచ్చే నెల 15 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎంపీసీ బైపిసి ఎంఈసి హెచ్ఈసి ఎంపీహెచ్డబ్ల్యు ఇతర కోర్సులు అందుబాటులో ఉన్నాయి ఆయన తెలిపారు.

# జిల్లాలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గణపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ కార్పొరేషన్ ఏ.ఈ. లతో పారిశుధ్యం, పన్నుల వసూలు, ఇందిరమ్మ ఇండ్లు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, ఉపాధి హామీ కూలీల మొబిలైజేషన్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు రోజువారీగా పర్యవేక్షించాలని, ప్రతి గ్రామపంచాయతీలో అంతర్గత రహదారుల నిర్మాణం, మురుగు కాలువలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణతో 100 శాతం పారిశుధ్యం నిర్వహించాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో నర్సరీలు సక్రమంగా నిర్వహించాలని, ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని గ్రామాలలో మంజూరు కాబడిన ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కార్మికులను ఎక్కువగా మొబిలైజ్ చేయాలని, ప్రతి గ్రామంలో రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ లీకేజీ ఉన్నట్లయితే వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో 100 శాతం పన్నులు వసూలు చేయాలని, గ్రామాలలో సందర్శించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ సరిగా లేనట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, 23వ తేదీ నుంచి ఒక ప్రత్యేక అధికారి, తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పంచాయతీల నిర్వహణ సరిగ్గా లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సొంత ఊరిపై మమకారం.. ఖోడద్‌లో ఉద్యోగుల 'జ్ఞాన' యజ్ఞం!

**తలమడుగు, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ఖోడద్ అభివృద్ధికి ఉద్యోగుల కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం తలమడుగు మండలం ఖోడద్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ, గ్రామంలో విజ్ఞానాన్ని పంచేందుకు లైబ్రరీని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామం నుండి ఎదిగిన ఉద్యోగులు తమ ప్రాంతంపై మమకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047' బ్లూప్రింట్‌ను సిద్ధం చేసిందని తెలిపారు. ఈ అభివృద్ధిలో గ్రామాలు కీలక పాత్ర పోషించాలని, ముఖ్యంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. ఉద్యోగాల కోసం సన్నద్ధమయ్యే




యువతకు ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. సివిల్ సర్వీసెస్ వంటి కఠినమైన పరీక్షలను సాధించాలంటే పట్టుదల, సరైన ప్రణాళిక అవసరమని తన సొంత అనుభవాలను కలెక్టర్ యువతతో పంచుకున్నారు. గ్రామంలోని ఉద్యోగులంతా కలిసి యువతకు కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే కాకుండా, స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ రంగాల్లో కూడా రాణించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీఓ శంకర్, గ్రామ ఉద్యోగుల సంఘం సభ్యులు వెంకట్, నర్సింలు, చంద్రారెడ్డి, అనిల్ రెడ్డి, స్వామి, అశోక్, భోజా రెడ్డి, గౌతమ్, గోవర్ధన్, లలిత, స్వామి, గ్రామ యువత, గ్రామస్తులు, గ్రంథాలయ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన**
**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**ఉద్యోగుల కృషిపై ప్రశంసల జల్లు**
**పట్టుదల ఉంటేనే సివిల్స్ సాధ్యం**
**యువతకు కలెక్టర్ రాజర్షి షా సక్సెస్ మంత్ర**
**పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి గ్రంథాలయం వరం**
**ఖోడద్‌లో గ్రంథాలయం ప్రారంభం..**



## సిఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్

**బెజ్జూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షుడు గోరింటల వసంత్ మరి కొంతమందిని ముందస్తుగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఉన్నత అధికారుల పిలుపుమేరకు చలో హైదరాబాద్ వెళ్తుండగా వారిని ఎస్సై సర్ధాజ్ పాషా ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో సుధాకర్, హజీస్ ఉన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ కావాలి

## ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలి
## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ఆత్మ' జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి కోసం వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖలు సమన్వయంతో కార్యక్రమాలు అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మత్స్య సంపద అభివృద్ధిపై దృష్టి సారించాలని, చేపల పెంపకం, నిల్వ, హార్వెస్టింగ్ అనంతరం చేపట్టాల్సిన ఆధునిక సాంకేతిక విధానాలపై రైతు సమూహాలు, మహిళా సంఘాలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దీంతో మత్స్య ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రైతుల్లో అవగాహన పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సులభంగా అర్థమయ్యే విధంగా ప్రతి శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ రూపొందించిన వీడియోలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, ప్రత్యక్ష నమూనాలు ప్రదర్శించాలని స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలల కాలం వ్యవసాయ పరంగా కీలకమని, వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని అధికారులకు గడువు విధించారు. ప్రతి మండలంలో ఎంపీడీఓలు నాయకత్వ బాధ్యతలు చేపట్టి అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో త్వరలోనే 'కిసాన్ మేళా' నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేళాలో ప్రగతిశీల రైతులను ఆహ్వానించి వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా సేంద్రీయ వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్, రూఫ్‌టాప్ గార్డెనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియా, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని డీపీఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, మత్స్య శాఖ ఎడి రాజ నర్సయ్య, వెటర్నరీ అధికారి బాలిగ్ అహ్మద్, జెడ్పీ సీఈవో శంకర్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో వాసవి వరల్డ్ పాఠశాలలో పాఠశాల భద్రతపై ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రమాదాల నివారణ తదితరు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా, హార్ట్ అటాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో విధానం ఎలా చేయాలి, గాయపడిన వారికి ప్రథమ చికిత్స ఎలా అందించాలి అనే విషయాలను సిబ్బంది ప్రాక్టికల్ డెమోస్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జగదీష్ రెడ్డి, కరెస్పాండంట్ పోత రెడ్డి, ప్రిన్సిపాల్ శైల జాయ్ సన్, ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, శివాజీ, అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.